ఆర్యవైశ్యులకు గుర్తింపు తీసుకొచ్చి పదవులిచ్చాం..

సత్తుపల్లి: మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య, వేంసూరు: మాట్లాడుతున్న ఎంపీ బండి పార్థసారథిరెడ్డి, హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు

ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లి, నవంబర్ 25: ఆర్యవైశ్యులకు గుర్తింపు తెచ్చి పదవులు ఇచ్చి జిల్లాస్థాయిలో వారి గౌరవాన్ని రెట్టింపు చేశామని సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం రాత్రి జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో సండ్ర మాట్లాడారు. ఆర్యవైశ్యులకు ఇచ్చిన మాట ప్రకారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా కొనసాగుతున్న నా స్నేహితుడిని రాజీనామా చేయించి కొత్తూరు ఉమామహేశ్వరరావుకు చైర్మన్‌గా నియమించామన్నారు. ఆత్మకమిటీ చైర్మన్ పదవిని వనమా వాసుకు ఇచ్చి గౌరవించామన్నారు. ఆర్యవైశ్యుల కులదైవమైన వాసవీమాత అమ్మవారి గుడి నిర్మాణానికి స్థలాన్ని కేటాయిస్తానన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రాగానే సత్తుపల్లిని జిల్లాగా చేస్తామన్నారు. ఎంపీ బండి పార్థసారథిరెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లోకి వచ్చిన స్వల్పకాలంలోనే ప్రజల సమస్యలను గుర్తించామని, పరిష్కారం కోసం తప్పకుండా కృషిచేస్తామన్నారు. సొంత నిధులతో నిర్మించిన గ్రంథాలయాన్ని అన్ని పనులు పూర్తిచేసి త్వరలోనే ఆదర్శవంతమైన లైబ్రరీగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోరుకునే ఎమ్మెల్యే సండ్రను ఆశీర్వదించి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కొండూరి సుధాకర్, నడిపల్లి రాధాకృష్ణ, మల్లూరు అంకమరాజు, గుండు ఉమామహేశ్వరరావు, శ్రీనివాసరావు, రేపాకుల శ్రీను, మల్లూరు సూర్యనారాయణ పాల్గొన్నారు.

మనసున్న మారాజు ముఖ్యమంత్రి కేసీఆర్.. - ఎంపీ బండి పార్థసారథిరెడ్డి

వేంసూరు, నవంబర్ 25: మనసున్న మారాజు ముఖ్యమంత్రి కేసీఆర్ అని, బడుగు, బలహీన వర్గాల మనోభావాలను తెలిసిన వ్యక్తిగా వారి అభ్యున్నతే ధ్యేయంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తూ సుపరిపాలన కొనసాగిస్తున్నారని రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వెంకటాపురం, ఎర్రగంటపాడు, చౌడవరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మట్లాడారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి సండ్రను అత్యధిక మెజార్టీ గెలిపించుకొని ముఖ్యమంత్రికి హ్యాట్రిక్‌ను గిఫ్ట్‌గా ఇద్దామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతినిత్యం ప్రజల అభ్యున్నతి కోసం ఆలోచిస్తారన్నారు. రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని ధృఢ సంకల్పం ఉన్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గస్థాయిలో అభ్యర్థి సండ్ర ప్రతిఒక్కరి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తిని ఈ ఎన్నికల్లో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలా వెంకటరెడ్డి, నాయకులు మారోజు సురేశ్, గాయం రాంబాబు, గొర్ల సత్యనారాయణరెడ్డి, మూడ్ రాందాస్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ సీఎం కేసీఆరే.. ఎంపీ బండి

పెనుబల్లి, నవంబర్ 25: ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని, ఆ దిశగా ప్రతిఒక్కరూ పనిచేయాలని రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మండలంలోని బూత్‌లెవల్ కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడారు. ఎదుటివారు మనల్ని చూసి ఈర్షపడే విధంగా పార్టీ కోసం, సండ్ర గెలుపు కోసం, కేసీఆర్ ముఖ్యమంత్రి అవ్వడం కోసం ఈ రోజు నుంచి వంద గంటలు విశ్రాంతి లేకుండా కష్టపడాలన్నారు. ప్రతి వ్యక్తికి, ప్రతి గ్రామానికి నేను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండలంలోని బూత్‌లెవల్ కమిటీ సభ్యులతో ఎంపీపీ లక్కినేని అలైఖ్య, జడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, మండలంలోని బూత్‌లెవల్ కమిటీ సభ్యులతో ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రసాద్, నీలాద్రి చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, సర్పంచ్ తేజావత్ తావునాయక్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, నాయకులు లక్కినేని వినీల్, చెక్కిలాల లక్ష్మణ రావు, కోట ప్రభాకర్, ఎస్‌కే గౌస్, కాకా సీతారాములు, వంగా గిరిజాపతి, చీపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సండ్ర సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

కల్లూరు: పార్టీలో చేరిన వారితో సండ్ర వెంకటవీరయ్య, తల్లాడ: పార్టీలో చేరిన వారితో సంభాని, సండ్ర

కల్లూరు, నవంబర్ 25: బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై శనివారం కల్లూరులో గుర్రం శ్రీనివాస్ ఆధ్వర్యంలో 20 కుటుంబాల ఆర్యవైశ్యులు సండ్ర వెంకటవీరయ్య, కొండూరి సుధాకర్‌ల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారిని గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. సండ్ర మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పీటీసీ కట్టా అజయ్‌బాబు, మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, లక్కినేని రఘు, కొండూరి సుధాకర్, నాయకులు పాల్గొన్నారు.

సంభాని, సండ్ర సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

తల్లాడ, నవంబర్25: శనివారం మండలంలోని రంగబంజర, మల్సూరుతండా గ్రామాల్లో సండ్ర వెంకటవీరయ్య, సంభాని చంద్రశేఖర్, కొండూరి సుధాకర్ సమక్షంలో వంద కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ 50 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీలో ఉన్నా గుర్తింపు లేకపోవడం దురదృష్టకరమని, అటువంటి కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మవద్దని బీఆర్ఎస్ నాయకులు, మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నమ్మకద్రోహం చేయడం తప్ప ప్రజలకు చేసేది ఏమీ లేదన్నారు. సండ్ర తెల్లకాగితం లాంటి వాడని, మంచి మనస్సున సండ్రను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల వెంకటశేషగిరిరావు, ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, జడ్పీటీసీ దిరిశాల ప్రమీల, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు దుగ్గిదేవర వెంకట్‌లాల్, ఏఎంసీ వైస్‌చైర్మన్ దూపాటి భద్రరాజు, సర్పంచ్‌లు మాలోత్ కల్యాణి, బద్ధం నిర్మల, తేలపుట్ల స్వరాజ్యం, అయిలూరి లక్ష్మి, చింతల రేణుక, తూము శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి, వజ్రాల రామిరెడ్డి, తూము వీరభద్రరావు, దూపాటి నరేశ్‌రాజు, శీలం శ్రీనివాసరెడ్డి, కట్టా రాము, అయిలూరి శివారెడ్డి, పోతురాజు వెంకటయ్య, జీవీఆర్, దిరిశాల దాసు రావు, జొన్నలగడ్డ కిరణ్‌బాబు పాల్గొన్నారు.

బండి, కోడూరి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

కల్లూరు, నవంబర్ 25: మండలంలోని వాచ్యానాయక్ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 100 కుటుంబాలు కృష్ణనాయక్, లక్ష్మణ్‌నాయక్‌ల ఆధ్వర్యంలో శనివారం శనివారం రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు కొండూరి సుధాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బండి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారందరినీ తమ కుటుంబసభ్యుల్లా భావించి అన్నివిధాలుగా ఆదరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, లక్కినేని రఘు, బోబోలు లక్ష్మణ రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లాడ: సండ్రకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

కల్లూరు: పార్టీ కండువా కప్పుతున్న కొడూరి

గ్రామాల్లో సండ్రకు జననీరాజనం

తల్లాడ, నవంబర్ 25: మండలంలోని రెడ్డిగూడెం, పినపాక, గొల్లగూడెం, కేశవాపురం, కుర్నవల్లి గ్రామాల్లో సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య ప్రచారం నిర్వహించి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. అనంతరం ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ కుర్నవల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా చేస్తామని పేర్కొన్నారు. సత్తుపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, కారు గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, రైతుమంధు సమితి మండల అధ్యక్షుడు దుగ్గిదేవర వెంకట్‌లాల్, వైరా మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ దూపాటి భద్రరాజు, సర్పంచ్‌లు బద్ధం కోటిరెడ్డి, వనిగండ్ల అలేఖ్య, అయిలూరి లక్ష్మి, నాయకులు బద్ధం కోటిరెడ్డి, కోడూరి వీరకృష్ణ పాల్గొన్నారు.

సండ్ర విజయాన్ని కోరుతూ ఇంటింటి ప్రచారం

సత్తుపల్లి టౌన్: తండ్రి తరఫున ప్రచారం చేస్తున్న సండ్ర తనయులు భార్గవ్, తేజ్

సత్తుపల్లి టౌన్, నవంబర్ 25: సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య విజయం కోసం ఆయన సతీమణి మహాలక్ష్మి, తనయులు భార్గవ్, తేజ ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్నారు. సత్తుపల్లి పట్టణంతో పాటు పెనుబల్లి, వేంసూరు, కల్లూరు, తల్లాడ మండలాల్లోని ఇంటింటికెళ్లి ప్రచారం చేస్తున్నారు. సండ్ర సతీమణి మహాలక్ష్మి గ్రామాల్లో ఇంటింటికెళ్లి మహిళలకు బొట్టు పెట్టి ఓట్లు అడుగుతున్నారు. మరోపక్క తండ్రి విజయం కోరుతూ సండ్ర కుమారులు భార్గవ్, తేజ రాత్రి, పగలు తేడాలేకుండా ప్రచారాలు సాగిస్తున్నారు.యువజన సంఘాల నేతలతో కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రచారం చేస్తున్నారు. ప్రచారంలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతోపాటు సండ్ర సత్తుపల్లి నియోజకవర్గానికి సంబంధించి మండలాల వారీగా ముద్రించిన కరపత్రాలను పంచుతూ ప్రచారం సాగిస్తున్నారు.

వీఎం బంజరలో..

ఈవీఎంపై అవగాహన కల్పిస్తున్న ఎంపీపీ అలైఖ్య, జడ్పీటీసీ మోహన్‌రావు

పెనుబల్లి, నవంబర్ 25: ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి సండ్రను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ లక్కినేని అలైఖ్య, జడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు ఓటర్లను అభ్యర్థించారు. శనివారం మండలంలోని వీఎం బంజరలో ప్రచారం నిర్వహించారు. పాతాకారాయిగూడెంలో సండ్ర తనయులు సండ్ర భార్గవ్, తేజ్ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు చింతనిప్పు శ్రీనివాసరావు, చీకటి మోహన్‌రావు, భారతి, వంగా సురేశ్ పాల్గొన్నారు.

సత్తుపల్లిలో.

సత్తుపల్లిలో కౌన్సిలర్ చాంద్‌పాషా

సత్తుపల్లి, నవంబర్ 25: సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యను ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 8వ వార్డు కౌన్సిలర్ షేక్ చాంద్‌పాషా ఓటర్లను అభ్యర్థించారు. శనివారం ఈవీఎంల ద్వారా ఇంటింటికెళ్లి ఓటువేసే విధానాన్ని ఓటర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మదీనాపాషా, జిన్ని, సురేశ్ పాల్గొన్నారు.

దుద్దేపూడిలో..

వేంసూరు: దుద్దేపూడిలో...

వేంసూరు, నవంబర్ 25: సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోరుతూ మండలంలోని దుద్దేపూడిలో బీఆర్ఎస్ నాయకులు శనివారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి సండ్ర వెంకటవీరయ్యను అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు మోరంపూడి శ్రీధర్‌బాబు, మోరంపూడి ముత్తయ్య, మోరంపూడి మోహన్‌రావు, రామకృష్ణ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలి

సత్తుపల్లి రూరల్, నవంబర్ 25: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో ఎన్నికల సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక చక్రవర్తి అన్నారు. పట్టణంలోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో ఓపీఓలకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు ఎలా నిర్వహించాలి... ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికలపై వారికి శిక్షణ ఇచ్చామన్నారు. వీరందరికీ కేటాయించిన పోలింగ్ బూత్‌ల్లో ఈనెల 29న జ్యోతి నిలయంలో ఉదయం 7గంటలకు హాజరుకావాలని, ఈవీఎం, బ్యాలెట్లు ఇచ్చి వారికి కేటాయించిన పోలింగ్ బూత్‌లకు పంపుతామన్నారు. శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న వారికి పోస్టల్ బ్యాలెట్ అందజేయగా అక్కడే ఓట్లు వేశారు. నోడల్ ఆఫీసర్ జయరామ్, ఎంఈవో రాములు, మున్సిపల్ కమిషనర్ సుజాత, తహసీల్దార్లు యోగేశ్వరరావు, సాంబశివుడు, ట్రైనీమాస్టర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నవచైతన్య సంస్థ ఆధ్వర్యంలో రగ్గులు అందజేత

సత్తుపల్లి టౌన్, నవంబర్ 25: పట్టణంలోని నవచైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ద్వారకాపురి కాలనీలోని పేదలకు సంస్థ బాధ్యుడు కృష్ణా జిల్లా అడవినెక్కలానికి చెందిన దద్దనాల రంగారావు, శమంతకమణి జ్ఞాపకార్థం కుమారులు విద్యాసాగర్, విజయసారథి, విద్యాధరరావుల సహకారంతో ప్రముఖ వైద్యులు గండికోట రమాకాంత్ శనివారం అందజేశారు.